నకిలీ నోటు కలకలం

నకిలీ రూ.వంద నోటు

కురవి, జనవరి 15: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ పరిసరాల్లో బుధవారం రూ.100 నకిలీ నోటు కలకలం సృష్టించింది. గుడిసెంటర్‌లోని వెంకన్నకు చెందిన హోటల్‌లో గుర్తుతెలియని వ్యక్తి టిఫిన్ తిని నకిలీ వంద నోటును యజమానికి అందించాడు. కొద్దిసేపటి తర్వాత హోటల్ యజమాని కౌంటర్‌లోని నగదు లెక్కిస్తుండగా నకిలీ నోటు గుర్తించాడు. ఆలయ దర్శనానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారని, ఒకటే వంద నోటా.. మరి కొన్ని ఉన్నాయా? అని ఆలయ పరిసరాల్లోని వ్యాపారుల్లో చర్చ జరుగుతోంది.

డోర్నకల్: నివాళులర్పిస్తున్న రెడ్యానాయక్

రెడ్యా పరామర్శ

డోర్నకల్, జనవరి 15: మండలంలోని జోగ్యతండా గ్రామపంచాయతీ చత్రుతండాలో బీఆర్ఎస్ నాయకుడు బానోత్ భిక్షం బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ ధరంసోత్ బాలూనాయక్, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి భిక్షంరెడ్డి, వార్డు కౌన్సిలర్ శరత్, మాజీ వైస్ ఎంపీపీ తుమ్మ వెంకట రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాయల వెంకటేశ్వర్లు, నంద నాయక్, తేజావత్ భాస్కర్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

మహబూబాబాద్ రూరల్, జనవరి 15 : దవాఖానలో చికిత్సపొందుతూ ఓ వృద్ధురాలు మృతిచెందింది. రూరల్ ఎస్సై దీపికా రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నడివాడకు చెందిన తీగల రాజమ్మ (75) ఈనెల 8న ఇంట్లో చుట్ట తాగేందుకు అగ్గిపుల్ల గీసి వెలిగించుకుంటుండగా చీరపై పడి మంటలు చెలరేగి ఒంటికి అంటుకున్నాయి. ఇంటి పక్కనున్న వారు గమనించి వెంటనే ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. వైద్యుల సూచన మేరకు మరుసటి రోజు మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం దవాఖానకు తరలించారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందింది.

సీపీఐ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 15 : ఈనెల 25న జరిగే సీపీఐ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ్‌సారథి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఉత్సవాలపై సమావేశం నిర్వహించారు. జిల్లాలోని 18 మండలాల నుంచి 5వేల మంది ప్రజలతో ఈనెల 25న బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తి చిహ్నం, తీగల సత్యనారాయణ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు వివరించారు. అజయ్ సారథి, పెరుగు కుమార్, నవీన్, వెంకన్న, శ్రావణ్, రమేశ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

బయ్యారం: ఇర్సులాపురం ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందిస్తున్న దాతలు

గంగారం: ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందిస్తున్న గ్రామస్తులు

డోర్నకల్: పెరుమాండ్ల సంకీసలో బహుమతి అందజేస్తున్న మాజీ సర్పంచ్ బొబ్బ లక్ష్మి

కొత్తగూడ: విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్

ఇంటింటా 'సంక్రాంతి'

- ఇళ్ల వాకిళ్లలో ఆకట్టుకున్న రంగవల్లులు
- ముగ్గులు, ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు
- హరిదాసు.. పతంగుల సందడి
- కనుమ రోజున పాడిపశువులను అలంకరించి.. పూజలు

నమస్తే నెట్‌వర్క్, జనవరి 15: జిల్లా వ్యాప్తంగా మంగళవారం సంక్రాంతి, బుధవారం కనుమ సంబురంగా జరిగాయి. ఇళ్ల వాకిళ్లలో అలుకు చల్లి, రంగురంగుల ముగ్గులు, చుక్కల ముగ్గులు వేసి, మధ్యలో గొబ్బెమ్మలు పెట్టి, ధాన్యం, రేగుపళ్లు పోశారు. మామిడి తోరణాలు, బంతిపూల హారాలతో దర్వాజలు సింగారించారు. మకర సంక్రాంతి సందర్భంగా ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. కనుమ సందర్భంగా పాడి పశువులను అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. పిల్లలు పోటాపోటీగా పతంగులు ఎగురవేశారు. ఇంటిల్లిపాది పిండివంటలు తిన్నారు. హరిదాసు సంకీర్తనలు, గంగిరెద్దులు విన్యాసాలతో గ్రామాల్లో సందడి నెలకొంది. ముగ్గుల పోటీల్లో మహిళలు, యువతులు, ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని, విజేతలు బహుమతులు అందుకున్నారు.

డోర్నకల్ మండలం పెరుమాండ్ల సంకీసలో రైతు సంఘం ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు నిర్వహించగా మింగు సరిత మొదటి, కోడి నాగమణి రెండో, జంగాల మాధవి మూడో బహుమతులు గెలుపొందారు. విజేతలకు దాత రామసాయం స్వాతి, భాను తేజరెడ్డి రామ్మూర్తి, నాగినేని రామకృష్ణ బహుమతులు అందజేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బ వెంకటరెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బొబ్బ లక్ష్మి, ఖమ్మం జిల్లా సీపీఎం నాయకులు తుమ్మ విష్ణువర్ధన్ పాల్గొన్నారు. మరిపెడ మండలంలో పండుగ విశిష్టత తెలిపేలా వేశారు. నర్సింహులపేట మండలంలోని పలు గ్రామాల్లో యువకులు కబడ్డీ, తాడు గుంజుడు, క్రికెట్ పోటీలు నిర్వహించారు. కనుమ సందర్భంగా పశువులకు పూలదండలు వేసి రంగులు పూసి చెలకల్లో నైవేద్యం చల్లారు. పశువులు బాగుండాలని రేగడి మట్టితో సంకురిణి బొమ్మ చేసి అన్నదానం నిర్వహించారు. చిన్నగూడూరు రామాలయం ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీల్లో పాల్గొనగా విజేతలకు బహుమతులు అందించారు. ఉన్నత పాఠశాలలో యువకులు కబడ్డీ, బ్యాడ్మింటన్ ఆటల పోటీలు నిర్వహించారు. నెల్లికుదురు మండలంలో పాడి పశువులను అలంకరించి, తోరణం కట్టి పశువులను దాని కింది నుంచి దాటించారు. బయ్యారం కాకతీయనగర్‌లో విజేతలకు ఎస్సై జగదీశ్ బహుమతులు అందించారు. ఇర్సులాపురంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఏనుగుల ఐలయ్య, రేఖ యాకయ్య, బండమీది సంపత్, వికాస్, శరత్‌రెడ్డి, అప్పయ్య పాల్గొన్నారు.

కేసముద్రం : ఇంటి వాకిట్లో ముగ్గుతో కేసీఆర్ చిత్రపటాన్ని వేసిన మంజుల

దంతాలపల్లి: కుమ్మరికుంట్లలో గంగిరెద్దుకు పూజలు

కేసముద్రం మండల కేంద్రంలో నటరాజ్ కళానికేతన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. విజేతలకు ఎస్సై మురళీధర్‌రాజ్, చైల్డ్ వెల్ఫేర్ జిల్లా చైర్‌పర్సన్ నాగవాణి బహుమతులు అందించారు. నటరాజ్ కళానికేతన్ సభ్యులు చీకటి వెంకట్రామనర్సయ్య, రావుల మురళి, నాగనబోయిన వెంకటేశ్వర్లు, కూర్న హరినాథ్, నల్ల కిరణ్, మహ్మద్ రఫీ ఉన్నారు. కాగా, ఉప్పరపల్లిలో మహిళ మంజుల తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్‌పై అభిమానాన్ని చాటుకుంది. తన ఇంటిముందు ముగ్గుతో తెలంగాణ భౌగోళిక పటాన్ని వేసి, అందులో కేసీఆర్ చిత్రాన్ని వేయగా ఆకట్టుకుంది. గంగారం మండల కేంద్రంలోని రేపల్లెవాడ, జెజ్జరివారిగుంపువాడల్లో మహిళలకు స్థానిక గ్రామ పెద్దల సమక్షంలో ముగ్గులు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

కొత్తగూడ గ్రామ పంచాయతీ పరిధి గాంధీనగర్‌లో నవోదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ ప్రారంభించగా, విజేతలకు బహుమతులు అందించారు. చెన్నూరి అమూల్యకు మొదటి బహుమతిగా రూ.3వేలు నగదు అందించారు. మల్లెల బాబు, కంగాల నాగేశ్వర్‌రావు, సిద్దబోయిన, లక్ష్మీనారాయణ, మల్లెల సారయ్య, సిద్దబోయిన కిషన్, నవోదయ యూత్ అధ్యక్ష, కార్యదర్శులు సిద్దబోయిన రమేశ్ పాల్గొన్నారు. గార్ల మండలం సీతంపేటలో ముగ్గులు, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. మంగళవారం విజేతలకు మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగమణి బహుమతులు అందజేశారు. బొర్ర శ్రీరాములు, పూనెం రాంబాబు, మోకాళ్ల రామకృష్ణ, గండు శ్రీను, సందీప్ పాల్గొన్నారు.

చిన్నగూడూరు : గెలుపొందిన క్రీడాకారులను అభినందిస్తున్న గ్రామస్తులు

నర్సింహులపేట: కొమ్ములవంచలో కబడ్డీ ఆడుతున్న యువకులు

చిన్నగూడూరు : ముగ్గులు వేస్తున్న మహిళలు

సిగ్నల్‌కాలనీ వాసుల్లో భయాందోళన

మహబూబాబాద్ రూరల్, జనవరి 15 : మహబూబాబాద్ పట్టణంలోని ఓ కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం.. పట్టణంలోని 26వ వార్డు సిగ్నల్ కాలనీలోని ఓ అద్దె ఇంట్లో దంపతులు రెండేళ్లుగా నివసిస్తున్నారు. కూలి పనికి వెళ్లి జీవించేవారు. మూడు రోజులుగా ఇంటికి తాళం వేయకుండా గడియ పెట్టి ఉంది. అనుమానం వచ్చి చుట్టుపక్కల వారు బుధవారం వెళ్లి చూడగా ఎవరూ లేరు. కొందరు తలుపు తెరిచి చూడగా గోడ పక్కన గుంత తవ్వి ఏదో పాతి పెట్టినట్లు ఉందని భయం వ్యక్తం చేస్తూ వివరించారు.

రెడ్యాను కలిసిన బీఆర్ఎస్ యూత్ నాయకులు

రెడ్యానాయక్‌తో యూత్ నాయకులు

చిన్నగూడూరు, జనవరి 15: మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను మండలంలోని ఉగ్గంపల్లిలో మంగళవారం బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు దుండి మురళి, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు బాదావత్ సురేష్ కలిశారు. మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందించి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ యూత్ నాయకులు ఉన్నారు.

ఉద్యోగ విరమణ వయస్సు పెంపు యోచన సరికాదు

కేసముద్రం, జనవరి 15: ఉద్యోగ విరమణ వయసు పెంపు యోచన సరికాదని టీపీటీపీ మండల అధ్యక్షుడు గుండు సురేందర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక లోటు సాకుతో ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచాలనే యోచనను విరమించుకోవాలని కోరారు. ఈ నిర్ణయం నిరుద్యోగులకు శాపంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వయో భారంతో ప్రజలు, విద్యార్థులకు సక్రమంగా సేవలు అందించలేరని పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగ యువతీ యువకులు ఎదురుచూస్తున్నారని, వయో పరిమితి పెంచి వారి ఆశలను ఆవిరి చేయొద్దని సూచించారు.

గడ్డివాము దగ్ధం

బయ్యారం, జనవరి 15: మండలంలోని ఉప్పలపాడు గ్రామ పంచాయతీ పరిధి గొల్లగూడెంలో మంగళవారం తెల్లవారుజామున గడ్డివాము దగ్ధమైంది. ధారావత్ నరేష్‌కు చెందిన మూడెకరాల గడ్డివాము ప్రమాదవశాత్తు నిప్పంటుకుంది. సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి ఫైర్ ఎఫ్ఎస్ఓ నాగేశ్వరరావు, సిబ్బంది జీవన్‌రెడ్డి, రాజు, రవి ఫైరింజిన్‌తో చేరుకొని మంటలు ఆర్పేశారు.

కాల్వలో పడి వృద్ధుడు మృతి

కేసముద్రం, జనవరి 15: మండలంలోని క్యాంపుతండా శివారు రాంసింగ్ తండాలో వృద్ధుడు ప్రమాదవశాత్తు ఎస్సారెస్పీ కాల్వలో పడి వృద్ధుడు మృతిచెందాడు. ఎస్సై మురళీధర్‌రాజ తెలిపిన వివరాల ప్రకారం.. బానోత్ వెంకన్న(70) తన ఇంటి ఎదుట ఎస్సారెస్పీ కాల్వ ఉంది. మంగళవారం ఉదయం నడుచుకుంటూ వెళ్తుండగా ప్రమాదవశాత్తు జారీ కాల్వలో పడి నీటిలో మునిగి మృతిచెందాడు. నీటిలో మృతదేహం కొట్టుకు రాగా స్థానికులు చూసి బయటకు తీశారు. మృతుడికి భార్య బాజ్యు, ఇద్దరు కుమారులు వీరన్న, రవి ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

'హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం'

కేసముద్రం, జనవరి 15: ఎన్నికల హామీల అమలులో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకుడు కన్మంతరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. పోడు రైతులకు షరతులు లేకుండా రైతుభరోసా డబ్బులు ఇవ్వాలని, రైతు రుణమాఫీ పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, మహిళలకు నెలకు రూ.2500, ఉపాధి కూలీలకు ఏడాదికి రూ.12వేలు అందించాలని డిమాండ్ చేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ కొందరికే వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుందర్, బిచ్చు, రాము, వీరన్న, లక్ష్మణ్, నవీన్ ఉన్నారు.

ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ రూరల్, జనవరి 15 : ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులందరికీ అందించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీవోలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా వంటి పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేయాలన్నారు. వాటి అమలుకు పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు లబ్ధిదారుల అర్హత ఆధారంగా అన్ని విభాగాల అధికారులు కలిసి బృందంగా ఏర్పడాలని సూచించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను ఇప్పటికే క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ సక్రమంగా విధులు నిర్వర్తించాలన్నారు. అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, వీరబ్రహ్మచారి, ఆర్డీవోలు గణేశ్, కృష్ణవేణి, జడ్పీ సీఈఓ పురుషోత్తం, డీసీవో వెంకటేశ్వర్లు, మధుసూదన్‌రాజ్, హరిప్రసాద్, కిరణ్, సురేష్ పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో మెనూ పాటించాలి

సంక్షేమ హాస్టళ్లలో మెనూ తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం అన్ని సంక్షేమ హాస్టళ్ల అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాల్లోని విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి సౌకర్యాలను పర్యవేక్షించాలన్నారు. విద్యార్థులకు అందించే ఆహారంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. డీఈవో రవీందర్‌రెడ్డి, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

తల్లి ప్రేమ విలవిల

జంతువుల్లోనూ తల్లి ప్రేమ ఉంటుంది. బిడ్డలకు ఏదైనా అయితే తల్లి ప్రేమ విలవిల్లాడిపోతుంది. కేసముద్రం మండలం కల్వల గ్రామంలో రోడ్డుపై గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి కుక్కపిల్ల మృతిచెందింది. రోడ్డుపై కళేబరం పడి ఉండగా తల్లి కుక్క అక్కడే రోదిస్తూ ఉంది. వాహనాలు రోడ్డుపై రాకపోకలు సాగిస్తున్నా బిడ్డ వద్దే చాలాసేపు ఉంది. ఇది చూసినవారు 'ఎంతైనా తల్లి ప్రేమ.. గొప్పది' అనడం కనిపించింది.

– కేసముద్రం, జనవరి 15

గంజాయి పట్టివేత.. ఇద్దరి రిమాండ్

కేసముద్రం, జనవరి 15: అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పోలీసులు పట్టుకొని, ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కేసముద్రం ఎస్సై మురళీధర్‌రాజ్, సిబ్బంది కోరుకొండపల్లి క్రాస్‌రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కారు అనుమానాస్పదంగా కనిపించగా సోదా చేశారు. ఈ క్రమంలో కారులో 5కిలోల ఎండు గంజాయి లభించింది. ఆంధ్రప్రదేశ్‌లోని నూజివీడుకు చెందిన అస్లాంఖాన్, విశాఖపట్నంకు చెందిన ప్రదీప్‌కుమార్ సీలేరు నుంచి గంజాయిని కేసముద్రం మీదుగా హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు వివరించారు. గంజాయి విలువ రూ.లక్షా 25వేలు ఉంటుందని, కారు, రెండు సెల్‌ఫోన్లను సీజ్ చేసి, నిందితులను ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. గంజాయి పట్టుకున్న ఎస్సైతోపాటు సిబ్బందిని సీఐ అభినందించారు.

విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సీఐ సర్వయ్య

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

గురుకుల ఎంట్రెన్స్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

మహబూబాబాద్ రూరల్, జనవరి 15 : ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో 5, 6, 7, 8, 9 తరగతుల్లో ప్రవేశాలకు నిర్వహించే కామన్ టెస్ట్ పోస్టర్‌ను ఎమ్మెల్యే మురళీనాయక్ బుధవారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందుతోందని, గ్రామాలు, తండాల్లోని నిరుపేదలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. వివిధ గురుకులాల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సర్కారు దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

గార్ల: మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో మురళీధర్

బయ్యారం/గార్ల, జనవరి 15: సర్కారు దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా వైద్యాధికారి మురళీధర్ అన్నారు. బుధవారం గంధంపల్లి, గార్ల మండలం ముల్కనూర్ పీహెచ్‌సీలను ఆకస్మికంగా తనిఖీ చేసి, నేషనల్ ప్రోగ్రాంలపై రివ్యూ చేశారు. ఆయన మాట్లాడుతూ గర్భిణులకు ఏఎన్ఎం, సిబ్బంది అవగాహన కల్పించి వారు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సికెల్ సెల్ స్క్రీనింగ్, ఎఫ్‌సీడీ స్క్రీనింగ్ వంటి వాటిపై దృష్టిసారించాలని సూచించారు. మాతాశిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం, లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ విజయ్‌కుమార్, వైద్యులు శ్రవణ్, ఉస్మాన్, సిబ్బంది రామకృష్ణ, రజిత ఉన్నారు. ముల్కనూర్ పీహెచ్‌సీ వైద్యులు సారంగం, విజయ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, హెచ్ఈవో రామకృష్ణ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి పరామర్శ

బిచ్యానాయక్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, జనవరి 15 : బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బానోత్ రవి కుమార్ తండ్రి బిచ్యానాయక్ అనారోగ్యంతో నెల రోజులుగా పట్టణంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా బుధవారం ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు పరామర్శించారు. హాస్పిటల్‌కు వెళ్లి బిచ్యానాయక్ ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జెరిపోతుల వెంకన్న పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న బ్లూ ఫౌండేషన్ సభ్యులు

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

మహబూబాబాద్ రూరల్, జనవరి 15 : మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామ పంచాయతీలో 40 మంది నిరుపేదలకు బుధవారం బ్లూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్లూ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు క్రాంతి కిరణ్ మాట్లాడుతూ కాఫీ బోర్డ్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీస్ ఆఫ్ కామర్స్ రిటైర్డ్ ఉద్యోగి, అభ్యుదయవాది విస్సంపల్లి వెంకటయ్య వర్ధంతి పురస్కరించుకుని నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు. కిషోర్, వెంకన్న, రాము పాల్గొన్నారు.

రాష్ట్ర మహా సభల పోస్టర్ ఆవిష్కరిస్తున్న పారిశుధ్య కార్మికులు

రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

డోర్నకల్, జనవరి 15: జిల్లా కేంద్రంలో ఈనెల 19వ తేదీన జరిగే తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) రాష్ట్ర రెండో మహాసభలను జయప్రదం చేయాలని టీయూసీఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిళ్లకంటి సూర్యం అన్నారు. మున్సిపల్ వర్కర్స్ రాష్ట్ర సభల పోస్టర్‌ను బుధవారం డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరించాయన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికులు వీరదాసు లక్ష్మణ్, జీడయ్య, గోపాల్, గౌతమ్, శ్రీను, శ్రీకాంత్, రామదాసు, రాణి, రామ, రజిత పాల్గొన్నారు.

యువత ఆదర్శంగా నిలవాలి

పండ్లు పంపిణీ చేస్తున్న ఎన్‌వైకే ప్రతినిధులు

తొర్రూరు, జనవరి 15: యువత ఆదర్శంగా నిలవాలని నెహ్రూ యువ కేంద్రం (ఎన్‌వైకే) వరంగల్ సూపరింటెండెంట్ బానోత్ దేవీలాల్ అన్నారు. స్వామి వివేకానంద జయంతి వారోత్సవాల్లో బుధవారం నెహ్రూ యువ కేంద్రం వరంగల్ జిల్లా యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆదేశాలతో సమాజసేవ దినోత్సవాన్ని పురస్కరించుకుని తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పలు హాస్పిటళ్లలో రోగులు, ముత్యాలమ్మ గుడి పక్కన గుడిసెల్లో నివసిస్తున్న వారికి, గోశాలలో గోవులకు పండ్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని మరిచిపోకుండా తమ వంతు సమాజసేవ చేయాలని పిలుపునిచ్చారు. నిర్మల హాస్పిటల్ డాక్టర్ గటిక రంజిత్‌కుమార్, నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బానోత్ వీరన్ననాయక్, యూత్ ప్రధాన కార్యదర్శి లునావత్ అఖిల్, బానోత్ బాలాజీ పాల్గొన్నారు.

బాధితురాలికి ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న ఎన్జీఎఫ్ ప్రతినిధులు

నెల్లికుదురు, జనవరి 15: మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లికి చెందిన న్యూ జనరేషన్ ఆఫ్ బీకే పల్లి ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన బాధితురాలికి బుధవారం రూ.లక్ష ఆర్థికసాయం అందించారు. నిరుపేద ఎండీ సలీమా కొంత కాలంగా కాలేయ సంబంధ వ్యాధితో బాధపడుతోంది. ఆస్పత్రుల్లో చూపించగా ఆపరేషన్ చేయాలని, అందుకు రూ.30లక్షలు ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో అంత ఆర్థికస్తోమత లేకపోయింది. ఈ విషయం తెలిసి ఆర్థికసాయం అందజేశారు. ఎన్జీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిర్ర యాకాంతం గౌడ్, ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసచారి, దిలీప్‌కుమార్, చిర్ర వెంకట్, బొల్లు మురళి, అశోక్‌కుమార్, పెరుమాండ్ల సుమన్, అజయ్. ఉమేశ్, శ్రీపాల్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

2009-10 పదోతరగతి విద్యార్థులు

మరిపెడ, జనవరి 15: మండల కేంద్రంలోని ప్రజ్ఞా హైస్కూల్‌లో 2009-10లో పదో తరగతి చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం జరిగింది. 14ఏళ్ల తర్వాత కలుసుకొని నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. నాటి గురువులను ఘనంగా సన్మానించారు. హెచ్ఎం మల్లు ఉపేందర్‌రెడ్డి, కరస్పాండెంట్ రమాదేవి, ఉపాధ్యాయులు అనంతరాములు, రవి, సురేందర్, మధుకర్, ఉప్పలయ్య, రఘురాం, శంకర్, ఉమ, అబేదా, లాలు, విద్యార్థులు అక్రం, ప్రవీణ్‌కుమార్, గణేశ్, మునీర్, అశోక్, భవానీ, కవిత, బుర్ర నవీన్‌యాదవ్, నరేష్‌రెడ్డి, వెంకటరమణ, మహేందర్, సుధాకర్ పాల్గొన్నారు.